విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5 శ్రీ సత్యసాయి
శుక్రవారం 25 ఏప్రిల్ 2025



# ప్రైవేట్ పాఠశాలలకు అండగా మండల విద్యాధికారి

- ప్రభుత్వ బడుల్లో క్రమశిక్షణ దేవుడెరుకు,
- ప్రైవేట్ బడుల వార్షికోత్సవాల్లో ఎంఈఓపై పుట్టుకొస్తున్న అభిమానం
- ఎంఈఓ నిర్వాకం వల్ల ప్రభుత్వ విద్యా హక్కు చట్టానికి తూట్లు
- నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ బడులను నడుపుతున్న యాజమాన్యం
- ప్రైవేట్ స్కూల్ వార్షికోత్సవానికి ప్రభుత్వ ఉద్యోగి హాజరు
- ప్రభుత్వ బడుల విద్య పూర్తిగా నిర్వీర్యం



file photo



కూడేరు, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను నిరుపేదల చదువుల కోసం ప్రభుత్వ బడులను ఆధునీకరణ చెయ్యాలని యోచించి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వ బడులను రూపురేఖలు మారుస్తూ నిరుపేదలకు ప్రభుత్వ బడుల్లో విద్య అందుబాటులో ఉండే విధంగా కంప్యూటర్ విద్య మరియు ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ సిలబస్ లాంటి అత్యంత ప్రమాణాలతో కూడిన విద్య తో పాటు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, స్కూల్ బ్యాగులను, ట్యాబ్ లను , పిల్లలకు ఫ్రీ పాస్, మధ్యాహ్నం భోజనం లాంటి పథకాలతో నిరుపేదలకు విద్యను అభ్యసించడం కోసం కోసం ఒక్కో విద్యార్థి కి రోజుకు 500 రూపాయలు చొప్పున ఖర్చు చేసి ఉచిత విద్యను అందిస్తా ఉన్న కూడా ప్రభుత్వ బడులలో ఉత్తీర్ణత శాతం మాత్రం పూర్తిగా తగ్గిపోవడంతో తల్లిదండ్రులు పిల్లల్ని ఎక్కడ చేర్పించాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. వీటన్నిటి పర్యవేక్షణ కోసమే ఒక మండల విద్యాధికారిని కూడా నియమించడం జరిగింది. కానీ మండల విద్యాధికారి మాత్రం ప్రైవేటు పాఠశాలలపై తనకున్నటువంటి మక్కువతో (ప్రేమతో) ప్రభుత్వ బడులపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రైవేట్ స్కూలు ఇదే అదునుగా భావించి ప్రభుత్వ విద్యా చట్ట నిబంధనలకు విరుద్ధంగా యదేచ్చగా బహిరంగ ప్రదేశాలలో వార్షికోత్సవాలు పేరిట పిల్లలకు గాలం వేస్తూ ప్రైవేట్ స్కూళ్లలో చేర్పించాలని ఉద్దేశంతోనే ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వార్షికోత్సవాల నిర్వహిస్తా ఉంటే ఆ ప్రైవేట్ స్కూల్స్ మద్దతుగా వార్షికోత్సవాలకు ఒక మండల విద్యాధికారి ,ప్రాథమిక పాఠశాల ఒక ప్రభుత్వ ఉద్యోగి హాజరు కావడంపై పలు అనుమానాల కు తావిస్తూ చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి విషయానికొస్తే ఒక ప్రాథమికోన్నత పాఠశాలలో విధులను నిర్వహిస్తూ ఉదయాన్నే 10 గంటల సమయానికి స్కూల్లో (తంభ )వేసి స్కూల్ నుండి వెళ్లిపోయి మండల కేంద్రంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకుని మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి స్కూలుకు చేరుకుని మరి మధ్యాహ్నం మూడు గంటలకు సమయానికి వెళ్ళిపోతున్నట్లు స్థానికులు తెలియజేశారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి,ఎంఈఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఏకమై ప్రభుత్వ బడుల విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నట్లు కనిపిస్తోందని బహిరంగంగా చర్చ జరుగుతోంది.దాంతో ప్రభుత్వ బడలు లో హాజరు శాతం తగ్గిపోవడంతో నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నట్లు ఫలితంగా బుధవారం రోజున పబ్లిక్ పరీక్షలు ఉత్తీర్ణత శాతం పూర్తిగా తగ్గిపోతున్నట్లు ఇదంతా కూడా మండల విద్యాధికారికి తెలిసే జరుగుతా ఉందా లేక తెలియక జరుగుతా ఉందా అన్న విషయాలు చర్చనీయంగా మారాయి. దాంతో ప్రభుత్వ బడుల్లో చదువులు సైతం నిరుపేద విద్యార్థులకు రోజురోజుకు ప్రభుత్వ ఉచిత విద్య దూరం దూరమవుతోంది. మండల విద్యాధికారి మాత్రం ప్రభుత్వ బడులలో కనీస పరీక్షలు లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రైవేట్ పాఠశాలల మీద తనకున్నటువంటి ప్రేమతో ప్రైవేట్ పాఠశాలలు రంగులు పూస్తూ ప్రైవేటు పాఠశాలలపై పర్యవేక్షణ లేని ఎంఈఓ పై ఆయనకు సహకరిస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవం




అనంతపురము, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )
జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో డి.పి.ఆర్.సి సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మెదటగా జిల్లా పరిషత్ కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూల మాలలతో నివాళులు అర్పించారు.అనంతరం డి.పి.ఆర్.సి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ సభలో పాల్గొని మెదటగా కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారతీయులకు మౌనం పాటిస్తూ, నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థకు రాజ్యంగ ప్రతిపత్తి కల్పించిన తర్వాత, ఏప్రిల్ 24వ తేదీన అమలులోనికి రావడం మొదలు నేటి దాకా గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ పంచాయితీలే ప్రజాస్వామ్యానికి హృదయమని నమ్మి, మన మహాత్మాగాంధీ గారు గ్రామ స్వరాజ్యం ఆలోచనలను మన ముందు ఉంచారు, 75సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో గ్రామ స్వరాజ్య సాధన దిశగా, గ్రామాలలో ఏ ఒక్కరు పేదవారిగా మిగలకుడదని, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే ధృడ సంకల్పంతో మన రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు ఈ మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థలో కీలకమైన గ్రామ స్థాయి వ్యవస్థను బలపరిచే ఆలోచనతో గ్రామా సచివాలయాల వ్యవస్థను మొదలుపెట్టి, ప్రతి శాఖకు చెందిన అధికారులను ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజల వద్దకు పాలన అందిస్తూ నిజమైన గ్రామ స్వరాజ్య స్థాపన చేశారని ఆ సచివాలయ వ్యవస్థను ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమ దిశగా కొనసాగించాలని తెలియజేస్తూ, ఉమ్మడి జిల్లాల అధికారులకు, ప్రజలకు జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలలో పంచాయితీ రాజ్ వ్యవస్థలో భాగమై ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు (ఆవులెన్న, వ్యాసాపురం మరియు గన్నేవారిపల్లి పంచాయితీ) సర్పంచులకు మరియు 29 మంది సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి జెడ్.పి.టి.సి., జిల్లా ప్రజా పరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు, డి.పి.ఓ కార్యాలయ పరిపాలనాధికారి శ్రీ నాగరాజు గారు, సర్పంచులు, పంచాయితీ రాజ్ అనుభంద శాఖల అధికారులు, యం.పి.డి.ఓ లు, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు

# కూటమి వచ్చాకే రైతులందరికీ యంత్రపరికరాలు అందుతున్నాయి

- కూటమి వచ్చాకే రైతులందరికీ యంత్రపరికరాలు అందుతున్నాయి
- వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- మూడు మండలాల రైతులకు 25లక్షల యంత్ర పరికరాలు పంపిణీ
- ఉపాధి హామీ ద్వారా వచ్చే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన




అనంతపురం, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమ సొంత పార్టీలోని కొందరు రైతులకు మాత్రమే యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు వంటివి వచ్చాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి రైతుకు యంత్రపరికరాలు అందిస్తున్నామన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే సునీత కార్యాలయం ఆవరణంలో ఉంచిన యంత్రాలను పరిశీలించారు. వాటి పనితీరు గురించి ఆరా తీశారు. అలాగే అవి రైతులకు ఎలా ఉపయోగపడుతాయన్నది కూడా తెలుసుకున్నారు. ఆ తర్వాత వ్యవసాయ అధికారులు శాలువా, గజమాలతో ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు యంత్రాలను పంపిణీ చేశారు. వీటిలో కల్టివేటర్-స్ప్రింగ్, రిజిడ్, స్టింగ్, పవర్ స్ప్రేయర్, వీడర్, టిల్లర్, లెవలింగ్ బ్లేడ్, రోటావేటర్, బండ్ ఫార్మర్, బాటరీ స్ప్రేయర్, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ వంటి పరికరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లోని 35మంది రైతులకు 25లక్షల విలువైన పరికరాలు అందించామన్నారు. ఇందులో 13లక్షలు రైతులు చెల్లిస్తే.. 12లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. గతంలో ఇదే మూడు మండలాల రైతులకు 25లారీల్లో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల వరకు మాత్రమే డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారని.. అయితే తాము ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాత 10ఎకరాల వరకు సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. అనంతపురం జిల్లా రైతులకు ఏ సమస్య ఉందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారని.. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఏది అడిగినా వెంటనే చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్లతోటల పెంపకంతో పాటు పలు రకాల పథకాలు వస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిని కేవలం డబ్బు కోసం మాత్రమే చూస్తే మీకు ఎలాంటి ఉపయోగం ఉండదని.. పండ్ల తోటలను ఆరేళ్లు పోషిస్తే.. ఆ తర్వాత మిమ్మల్ని 20 నుంచి 30ఏళ్లు పోషిస్తాయన్నారు. ఇంకా అర్హులైన రైతులందరికీ త్వరలోనే యంత్ర పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

# అనంతపురం జిల్లా మరోసారి అగ్రగామిగా - ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ అభినందనలు




అనంతపురం, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా లో స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ) కార్యక్రమాల అమలులో అనంతపురం జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత జిల్లాలో స్వచ్ఛత పట్ల అధికార యంత్రాంగం చూపిన కృషికి, ప్రజల సహకారానికి తార్కాణమని ఎంపీ గారు పేర్కొన్నారు.

"ఈ గొప్ప విజయానికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. పరిశుభ్రత, పట్టుదల, ప్రగతికి ప్రతీకగా నిలిచిన ఈ పురస్కారం అనంతపురం పరిపాలనకు ఎంతో గొప్ప గుర్తింపు," అని ఎంపీ గారు పేర్కొన్నారు.

గత కొన్ని నెలలుగా ఓడిఎఫ్ ప్లస్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో విజయవంతంగా అమలు చేసి, వాటిని మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించింది.

ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ జిల్లాల జాబితాలో అనంతపురం జిల్లా ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు, శ్రీ సత్యసాయి జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది.

ఈ పురస్కారాలను గౌరవ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మంగళగిరిలో జరిగిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం %-% 2025 కార్యక్రమంలో అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ గారు, "ఇది అనంతపురం ప్రజలందరికీ గర్వకారణం. ప్రభుత్వం చూపిన చొరవ, జిల్లా యంత్రాంగం చేసిన కృషి, ప్రజల భాగస్వామ్యం కలిసొచ్చిన ఈ విజయం జిల్లాను అభివృద్ధి మార్గంలో మరింత ముందుకు నడిపిస్తుంది," అని తెలిపారు

# మలేరియా అంతం మనతోనే గోడపత్రికను ఆవిష్కరణ





అనంతపురం, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భమును పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి మలేరియా అంతం మనతోనే అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు మునిసిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది పరస్పర సహకారంతో ప్రజలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ కల్పించాలని తెలిపారు. జిల్లా మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే మరియు వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలు చక్కగా జరిగి అందరిలో మార్పు వస్తే మలేరియా అంతం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, ఎన్ హెచ్ ఎం మేనేజర్ కిషోర్,సం-ాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఇన్చార్జి మాస్ మీడియా అధికారి త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, అబ్దుల్ మునాఫ్, గిరిధర్ రెడ్డి, సూపర్వైజర్లు శ్రీధర్ మూర్తి, నూర్ భాషా,రమేష్ లోకేశ్వర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో ఎక్కడా కూడా నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడతాం.



ముదిగుబ్బ, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలో ప్రజలు ఇటీవల నీటి ఎద్దడితో తీవ్రంగా బాధపడుతున్న విషయాన్ని పది రోజుల క్రితం ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి రావడంతో, ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు మంత్రి ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలంలో వెళ్లి ముదిగుబ్బ పంప్ హౌస్ లో ఉన్న మోటర్లు చెడిపోయిన వాటిని పూర్తిగా మరమ్మతులు చేయించి నీటి కొరతను తీర్చడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ బాబు అక్కడి పనులను పరిశీలించి నీటి ఎద్దడిని నివారించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే మోటార్లను మరమ్మత్తు చేసి మళ్లీ నీటి సరఫరాను పునరుద్ధించడం పట్ల ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తొలుత హరీష్ బాబు సంబంధిత అధికారులతో సమావేశమై సమస్యలపై వారు చర్చించడం జరిగింది. తదుపరి అధికారులు సమస్యలను వివరిస్తూ రెండు స్పేర్ మోటార్లు అవసరం ఉందని, అంతేకాకుండా 20 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం గల కొత్త సంపు నిర్మించాలన్న, లేదా ఐచికంగా సిపిడబ్ల్యూఎస్ పథకం కింద పది లక్షల లీటర్ల సామర్థ్యము గల సంపు అవసరముందని వారు వివరించారు. ఈ ప్రతిపాదనలు విన్న హరీష్ బాబు మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా మండల గ్రాండ్ కింద చేపడతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, అధికారులు, ముదిగుబ్బ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, గోసాల కృష్ణమూర్తి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# తాడిపత్రి రైల్వే పోలీసు స్టేషన్లో డాగ్ స్క్వాడ్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీలు






తాడిపత్రి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు మేరకు ఈరోజు తాడిపత్రి రైల్వే స్టేషన్లో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా కేంద్రం నుండీ విచ్చేసిన పోలీస్ డాగ్ స్క్వాడ్ మరియు తాడిపత్రి అర్బన్ పోలీసులు సంయుక్తంగా చెకింగులు నిర్వహించారు. తాడిపత్రి అర్బన్ ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా రైళ్లలో తనిఖీలు చేశారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో తర్ఫీదు పొందిన షైనీ జాగిలం ద్వారా తాడిపత్రి గుండా వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా మచిలీపట్నం రైలులో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను షైనీ జాగిలం ద్వారా తనిఖీ చేసి పంపారు.

AP 4PG 25 04 2025 FRIDAY qxp_Layout 1 25-04-2025 05:50 AM Page 2



# ఏ టీ ఎం సెంటర్ ను ప్రారంభించిన పి.హెచ్.ఆర్.సి స్టేట్ జనరల్ సెక్రెటరీ



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )
నంద్యాల జిల్లా కేంద్రంలో గురువారం యాడికి మండల కేంద్రానికి చెందిన పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి నూతన ఏటీఎం సెంటర్ ను ప్రారంభించారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని ఐ.డి ఎఫ్.సి ఫస్ట్ బ్యాంకు బ్రాంచ్ నూతన ప్రారంభోత్సవానికి ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్ బ్యాంకు స్టేట్ హెడ్ శ్రీనివాసులు ఆహ్వానం మేరకు పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి హాజరై బ్యాంకు ఏ.టీ.ఎం సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కే చంద్రమౌళి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమలపాడు గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం






యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )
యాడికి మండలం కమలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకుడు జల్లా గంగిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీరాజ్ శాఖ ప్రముఖ పాత్ర వహిస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు అత్యంత చేరువగా ఉండేది ప్రజా ప్రతినిధి వ్యవస్థ అని, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామస్తులందరి సహకారంతోనే గ్రామము అభివృద్ధి చెందుతుందని, అందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# చిల్లవారిపల్లిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.




తాడిమర్రి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
తాడిమర్రి మండలం చిల్లవారిపల్లిలో ఇటీవల తాగునీటి కొరత తీవ్రమైన నేపథ్యంలో, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వము సంకల్పబద్ధంగా ముందడుగు వేయడం జరిగింది. గ్రామంలో నీటి ఎద్దడి అధికంగా ఉండటంతో, తాగునీటి అందుబాటును మెరుగుపరిచేందుకు పంచాయతీ అధికారుల సమన్వయంతో నీటి టాంకర్ల ద్వారా తాగునీటి పంపిణీ చేయడం జరుగుతోంది. ప్రజలకు తక్షణ ఉపశమనం కల్పించేందుకు దీర్ఘకాలిక పరిష్కారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, గురువారం చిల్లవారిపల్లిలో రెండు కొత్త బోర్లను వేయించారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా తాగునీటి సరఫరా అందించాలనే దృఢ సంకల్పంతో ఈ బోర్ల పనులు చేపట్టారు. కొత్తగా వేయిస్తున్న బోర్ల పనులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వెళ్ళి పర్యవేక్షించారు. పనుల పురోగతిని సమీక్షిస్తూ, వాస్తవిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల భద్రత, ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వము అనుసరిస్తున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. ప్రజల నిత్యావసరాలు తీరే వరకు ప్రభుత్వం పూర్తిగా మద్దతుగా నిలుస్తుందని మంత్రిగారు హామీ ఇచ్చారని హరీష్ బాబు తెలియజేశారు. నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు భవిష్యత్‌లో మరిన్ని చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు

# పదవ తరగతి ఫలితాల్లో విజన్ ట్యూషన్ విద్యార్థుల విజయకేతనం



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )
పదో తరగతి ఫలితాల్లో విజన్ ట్యూషన్ విద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అద్భుతమైన మార్కులు సాధించారని విజన్ ట్యూషన్స్ ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఇందులో ఏ.దేదీప్య 581 మార్కులు, ఏ.యాస్మిన్ 573 మార్కులు, ఎస్.విక్రమ్ రెడ్డి 570 మార్కులు, బి.తరిణి 566 మార్కులు, వి.సంపత్ కుమార్ 556 మార్కులు, బి.భాగ్యలక్ష్మి 550 మార్కులు, జి.సాయి దీపిక 547 మార్కులు, వి.మహమ్మద్ అర్బాజ్ 543 మార్కులు, సి. చంద్రకళ 541 మార్కులు, సి. వరలక్ష్మి 538 మార్కులు, ఆర్.లక్ష్మీ ప్రసన్న 537 మార్కులు, కే.సుజీ 524 మార్కులు,ఆర్.లక్ష్మీ ప్రసన్న 517 మార్కులు, సి. మోహన్ కృష్ణ 517 మార్కులు సాధించడం జరిగినది. ప్రతి రోజు ఉదయం 6గంటలకే ట్యూషన్ కి వచ్చి 8గంటలకు జడ్పీ హై స్కూల్ మరియు మోడల్ స్కూల్ కి వెళ్లి తిరిగి 5గంటలకు ట్యూషన్ కి వచ్చి రాత్రి 8గంటల వరకు కష్టపడి చదివి ఈ మార్కులు సాధించామని, ఈ విజయానికి జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ మరియు విజన్ ట్యూషన్స్ ఉపాధ్యాయ బృందం కారణం అని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి సహకారం అందించిన తల్లి దండ్రులకు విజన్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు

# శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవము లో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ



అనంతపురం, ఏప్రిల్ 23(అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం జిల్లా నార్పల మండలం, బీ పప్పూరు గ్రామం శ్రీ శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు, గ్రామ పెద్దలు ప్రజలతో కలిసి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రజలకు భోజనాన్ని ఎంపీ గారు వడ్డించారు. ప్రజలందరూ గ్రామంలో కలసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కార్యకర్తలు, నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీ ఆల%శీ% నర్సా నాయుడు గారు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ గారు, రైల్వే కమిటీ మెంబర్ శ్రీ శివప్రసాద్ గారు, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ శ్రీ నరసింహులు గారు, గురువులు నారాయణస్వామి ఈశ్వరయ్య గారు, శ్రీ సత్యనారాయణ గారు, సరే సుధాకర్ గారు, తిరుపతయ్య గారు, శ్రీ సంజీవరెడ్డి గారు, శ్రీ నరసన్న గారు గ్రామం చుట్టుపక్కల గ్రామాల నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

# పది ఫలితాలలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని స్టార్ పారడైజ్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మంచి ప్రతిభను కనబరిచి ఉత్తమ మార్కులు సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు మాట్లాడుతూ 15మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా 15 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, నూరు శాతము ఉత్తీర్ణత సాధించడంతోపాటు సుబియా సుల్తానా 582 /600 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది.
జయలక్ష్మి 576, తేజ 548, మౌనిక 541, నందిని 537, చేతన 524, కృపా జ్యోతి 520, ఖాజా నవాజ్ 513, ఇందు 511, జాన్సీ లక్ష్మి 488, గరుడ శేఖర్ రెడ్డి 481, ప్రకాష్ రెడ్డి 463, నవ్యశ్రీ 457, హారిక 423, ఫర్హత్ 411 మార్కులు సాధించారని,
500 పైగా మార్కులు సాధించినవారు 09 మంది వున్నారని తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల మేనేజ్ మెంట్ నాగేంద్ర, రంగా, ఇలాహి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థతో గ్రామాల అభివృద్ధి







యాడికి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ )
పంచాయతీరాజ్ వ్యవస్థ తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఇందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామ సర్పంచ్ మార్కే రామలక్ష్మి తెలిపారు. గురువారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ రామలక్ష్మి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పంచాయతీ వ్యవస్థ ద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీ కన్న కలలు పంచాయతీరాజ్ వ్యవస్థతో నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మార్కే రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగాపంచాయతీరాజ్ దినోత్సవం



కూడేరు, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
కూడేరు మండలం కేంద్రంలోని ఎంపీడీవోకార్యాలయం నందు గురువారం ఎంపీడీవో కుల్లాయి స్వామి ఆధ్వర్యంలో పంచాయతీ దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక మండల అధికారులతో నిర్వహించారు. మండల ఎంపీడీవో కార్యాలయంలో మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటైనప్పటి నుండి నేటి వరకు పంచాయతీల గ్రామాలఅభివృద్ధి దేశానికి పట్టుకొమ్మలాంటివని వాటి ప్రాధాన్యత తదితర అంశాలపై అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి రాధాకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగ దివ్య, ఏపీవో పోలేరయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీలు పంచాయతీరాజ్ వివిధ శాఖలకు సంబంధించి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కుమార్తె వివాహ ఆహ్వాన వేడుకల కార్యక్రమం అద్భుతం.....



కళ్యాణదుర్గం, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె చరిత రాజగోపాల్ తనయుడు రాహుల్ ఆదిత్య వివాహ వేడుకల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే సురేంద్రబాబు వారి వియ్యంకులు రాజగోపాల్ కుటుంబ సభ్యులు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామం పల్లె నుంచి ఆహ్వాన పత్రికలు పంచడం ప్రత్యేకించి వారి కుటుంబ సభ్యులే ఆహ్వానించడం పట్ల కళ్యాణదుర్గం ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారు కళ్యాణదుర్గం లో మునుపెన్నడు జరగని క్రమంలో మొదటిసారిగా మన ఎమ్మెల్యే సురేంద్రబాబు తమ కుమార్తె వేడుకలను ఆహ్వానించే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరిని ఆహ్వానించడం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అంతే విధంగా కళ్యాణదుర్గం నియోజక వర్గాన్ని అభివృద్ధి దశలో తీసుకెళ్లేందుకు మాకు మంచి నాయకుడు వచ్చాడని నియోజక వర్గ ప్రజలు అభిప్రాయం ఆశ అని కోరుకుంటున్నారు

# ఉగ్రవాద దాడిని ఖండించిన టిడిపి నాయకులు రామకృష్ణ



అనంతపురం ఏప్రిల్ 24:
జమ్మూ కాశ్మీర్లో ఇటీవల టూరిస్టులపై జరిగిన ఉగ్రవాద దాడిని ఖండించారు అనంతపురం టిడిపి నాయకులు సోమర రామకృష్ణ .... ఉగ్రవాద బాధితుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ య ్ ు న ప్రార్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశ భద్రతపై ఐక్యతను చాటాలని కుల, మత, భాష, ప్రాంత భేదం లేకుండా అందరూ దేశం కోసం ఐక్యంగా ఉండాలని రామకృష్ణ తెలిపారు.

# ధర్మవరాన్ని ఒక పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
ఈరోజు ఉదయం ధర్మవరం పట్టణంలోని ఇందిరానగర్ ప్రాంతంలో, రాఘవేంద్ర స్వామి ఆలయం ఎదురు వీధిలో మనం ధర్మవరం – మన స్వచ్ఛ కార్యక్రమం కింద ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెత్తతో పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బంది కలిగిస్తున్న ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచారు. అనంతరం, ఆ ప్రదేశాన్ని పచ్చదనంతో నింపేందుకు మొక్కలు నాటి, పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దారు.
ఈ సందర్భంగా ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నియమితంగా జరిపి ధర్మవరాన్ని ఒక పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన పట్టణంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం అని తెలిపారు. కమిషనర్ ప్రమోద్ కుమార్ కూడా ప్రజల సహకారంతో ఈ మార్పు సాధ్యమైందని, ప్రతి ప్రాంతాన్ని ఈ విధంగా అభివృద్ధి చేయాలన్నదే తమ సంకల్పమని తెలిపారు. ప్రజలు స్వచ్ఛత పట్ల బాధ్యతగా వ్యవహరించి, మన పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపించాలని వక్తలు పిలుపునిచ్చారు

# అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఆర్డిఓ గారిని కలిసిన సమాచార హక్కు పరిరక్షణ సంఘాలవారు అధ్యక్షులు ఉపాధ్యక్షులు





తాడిపత్రి, ఏప్రిల్ 24 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కలెక్టర్ ఆఫీస్ 24-04-2025 వ తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమాచార హక్కు చట్టం జిల్లా నోడల్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారి గారిని డిఆర్ఓ గారి కార్యాలయంలో కలిసి సమాచార హక్కు చట్టానికి సంబంధించి జిల్లా కోఆర్డినేషన్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు %ూ%. హొన్నూర్ ప్ప మరియు సమాచార హక్కు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి. లా లే నాయక్ మరియు జిల్లా అధ్యక్షుడు రాయల కొండయ్య అదేవిధంగా ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ జిల్లా అధ్యక్షుడు కేపీ రాజు కలిసి ఉమ్మడిగా ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఇద్దరు ఆర్టిఐ కార్యకర్తలతో కలిసి వెంటనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమామ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటేగంటి నబి రసూల్, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి అనంత కుమారి , మరియు జాయింట్ సెక్రటరీలు మహేష్ కుమార్ పాముఠాయ్ భాను కిరణ్ గణేష్ మరియు రామాంజనేయులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యురాలు సి మల్లేశ్వరి గారు పాల్గొనడం జరిగింది డిఆర్ఓ గారు ఈ విషయంపై స్పందించి వెంటనే సంబంధిత సిబ్బందిని పిలిపించి మాట్లాడడం జరిగింది అనంతరం సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ. హొన్నూరప్పముద్రించిన భారత రాజ్యాంగం పుస్తకములను డి ఆర్ వో గారిచే ఆవిష్కరించడం జరిగింది చివరిగా డిఆర్ఓ గారు మాట్లాడుతూ తప్పకుండా ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని సభ్యులందరికీ హామీ ఇవ్వడం జరిగింది







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి


ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.

దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.
ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తెలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.



ఉడ్ ఫర్నీచర్..

ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.
వీటిమూలల్లో కర్పూరం, నాప్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.
అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.
తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.
ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.
మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా

1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

## సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి. ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస-్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..


ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కుల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.

దుమ్ము దులిపేందుకు..

ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, డస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.



# హీరోయిన్ హన్సికపై దారుణంగా కేసు నమోదు.. కష్టాల్లో దేశముదురు బ్యూటీ



తెలుగు సినిమా దగ్గర హీరోయిన్ గా అత్యంత పిన్న వయస్సులోనే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోయిన్స్ లో ఇటీవల యంగ్ హీరోయిన్స్ శ్రీలీల అలాగే కృతి శెట్టి లాంటి బ్యూటీలు కనిపిస్తారు. కాగా ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా కేవలం తమ 17వ ఏటకే సినీ రంగ ప్రవేశం చేసి తెలుగు ఆడియెన్స్ మెయిన్ గా యువత హృదయాలు కొల్లగొట్టారు. ఇలాంటి అంశాలు మన హీరోయిన్స్ లో ఒకింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి కానీ వీళ్ళ కంటే చిన్న వయస్సులోనే తన వయసుకి మించిన రోల్ చేసిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది హన్సిక మోత్వానీ అని చెప్పాలి. మన తెలుగు సినిమాకి అయితే దేశ ముదురు సినిమాతో అప్పట్లో సంచలనం రేపిన హన్సిక తన తెలుగు సినిమా చేసిన నాటికి తన వయస్సు కేవలం అంటే కేవలం పదిహేనేళ్ళు మాత్రమే.

ఇలా పదిహేనేళ్లకే కెరీర్ స్టార్ట్ చేసిన హన్సిక అక్కడ నుంచి హిందీ కంటే ఎక్కువ తెలుగు సహా తమిళ సినిమాలు చేస్తూ సౌత్ లోనే బిజీగా మారింది. ఇలా కొన్నేళ్లపాటు తన హవా చూపించింది కానీ నెమ్మదిగా ఫేడ్ అవుట్ అవ్వడం కూడా మొదలైంది. కాగా ఇలా గత 2022 ఏడాదిలో హన్సిక అన్నేళ్ల సినిమా లైఫ్ నుంచి పెళ్లి చేసుకొని షాకిచ్చింది. చాలా సింపుల్ గా పెళ్లి చేసేసుకుంది కానీ తాజాగా ఈ హీరోయిన్ పై గృహ హింస కేసుకు సంబంధించి వార్తలు వైరల్ గా మారాయి. అయితే ఈ గృహ హింస కేసులు అనేవి దాదాపు భర్తలపై భార్యలు పెడుతుంటారు అని ఎక్కువగా వింటుంటారు. కానీ ఇక్కడ హన్సిక మీద ఆమె భర్త పెట్టాడా అంటే? సమాధానం కాదు అని తెలుస్తుంది. మరి హన్సిక మీద గృహ హింస కేసు పెట్టడం ఏంటి అనేది ఆరా తీస్తే అసలు విషయం బయటకి వచ్చింది.

కాగా హన్సికకి ఓ సోదరుడు ఉన్నాడు. ప్రశాంత్ మోత్వానీకి హన్సిక కంటే ముందే 2020 లో వివాహం జరిగింది. కాగా తనకి తన భార్యకి సరైన సఖ్యత లేని నేపథ్యంలో తన భార్య అతనిపై సహా హన్సిక ఇంకా వారి అమ్మపై కూడా గృహ హింస కేసును పెట్టిందట. కాగా గత కొన్నాళ్ల నుంచి సాగుతున్న ఈ కేసు నుంచి తనని తన తల్లిని తప్పించాలని తనకి సంబంధం లేదు అన్నట్టుగా ముంబై కోర్ట్ ని ఆమె ఆశ్రయించిందట.
దీనిపై ప్రస్తుతం వాదోపవాదనలు ఇరు పక్షాల వైపు జరుగుతున్నాయట. అలాగే ప్రస్తుతం ముందస్తు బెయిల్ లో హన్సిక ఉన్నట్టుగా కూడా తెలుస్తుంది. మరి ఈ కేసు విషయంలో హన్సికకి ఎలాంటి తీర్పు దక్కుతుందో చూడాలి. మరి కాగా హన్సిక ఇపుడు తెలుగులోనే పలు సోలో సినిమాలు చేస్తుండగా వాటితో పాటుగా పలు రియాలిటీ షోస్ లో న్యాయ నిర్ణేతగా కూడా చేస్తున్నారు. హీరోయిన్ గా అయితే ప్రస్తుతం తనకి ఎలాంటి అవకాశాలు లేవు.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..
ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.
అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.
పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచిది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.
నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# సికందర్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్


రాజ్‌కోట్ రాజవంశానికి చెందిన సంజయ్ రాజ్‌కోట్ అలియాస్ సికందర్ అలియాస్ రాజాసాబ్ (సల్మాన్ ఖాన్), రాణి సాయిశ్రీ (రష్మిక మందన్న) అన్యోన్య దంపతులు. తమ ప్రాంతంలోని ప్రజలను కంటికి రెప్పలా చూసుకొంటారు. మంత్రి ప్రధాన్ (సత్యరాజ్)తో వైరం కారణంగా సాయిశ్రీ మరణిస్తుంది. అయితే తన కోరిక మేరకు ముగ్గురికి ఆమె అవయవదానం చేస్తుంది. అయితే అవయవదానం పొందిన వారికి మంత్రి ప్రధాన్ నుంచి ముప్పు ఏర్పడుతుంది. అయితే ఆ ముగ్గురు జీవితాల్లో ఉన్న సమస్యలు, మంత్రి అనుచరులు దాడిని అడ్డుకొనేందుకు సికందర్ ముంబైకి వెళ్తాడు.


మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్‌తో సికందర్ గొడవ ఏమిటి? తన కొడుకుతో గొడవ పడిన సంజయ్‌తో మంత్రి ఎలా ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు? సాయిశ్రీ ఎలా చనిపోయింది? అవయవదాన గ్రహీత వైదేహీ (కాజల్ అగర్వాల్)కు ఉన్న సమస్య ఏమిటి? మిగితా ఇద్దరు ఆర్గాన్ డొనేషన్ తీసుకొన్న వారికి ఏర్పడిన ప్రమాదానికి సికందర్ ఎలా అడ్డుగా నిలిచాడు. మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్ పరిస్థితి ఏమైంది? మంత్రి ప్రధాన్‌కు ఎలాంటి గుణపాఠం చెప్పాడు? అనే ప్రశ్నలకు సమాధానమే సికందర్ మూవీ సినిమా కథ.

దర్శకుడు ఏఆర్ మురగదాస్ గతంలో కూడా సామాజిక అంశాలను ఇతివృత్తంగా చేసుకొని సోషల్ రెస్పాన్సిబిలిటీతో సినిమాలను అందించారు. సల్మాన్ లాంటి స్టార్ హీరోను టార్గెట్ చేసుకొని అవయవదానం గురించి ప్రేక్షకులకు అవగాహన కల్పించే విధంగా సల్మాన్ ఇమేజ్‌కు తగిన కథను రాసుకొన్నాడు. అయితే కథను బలమైన సన్నివేశాలు రాసుకొనే క్రమంలో ఆయన ట్రాక్ మిస్ అయ్యాడనే ఫీలింగ్ కలుగుతుంది. మంత్రి, ఆయన కొడుకుతో వైరం అనే పాయింట్‌ను ఈ కథలోకి జొప్పించడమే మైనస్‌గా మారింది. రాజవంశానికి చెందిన రాజాసాబ్.. తలచుకొంటే ఏదైనా చేయగలడు. కానీ ఆ క్యారెక్టర్‌కు ఉన్న స్ట్రెంగ్త్‌ను సరిగా ఉపయోగించుకోలేకపోయాడనే ముమ్మాటికి నిజం. సల్మాన్ ఖాన్ ఎనర్జీ, స్టార్‌డమ్‌ను క్యాష్ చేసుకోవడంలో మురగదాస్ పూర్తిగా విఫలమయ్యాడని చెప్పవచ్చు. ఇక సల్మాన్ ఖాన్ రాజాసాబ్‌గా తన స్టైల్, ఎనర్జీ, ఇమేజ్‌కు తగినట్టుగానే ఫ్యాన్స్‌కు పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టాడనే చెప్పాలి. కానీ సల్మాన్ పాత్ర చూస్తే కింగ్ సైజ్ క్యారెక్టర్ మాత్రం కాదు. రష్మిక యువరాణిగా గ్లామరస్‌గా కనిపించింది. కానీ రష్మిక బాక్సాఫీస్ జోష్‌కు అడ్డుకట్టపడిందనే చెప్పాలి. కాజల్ అగర్వాల్ చాలా నాసిరకమైనా పాత్రకే పరిమితమైంది. ఎలాంటి స్కోప్ లేని వైదేహీ పాత్రలో కనిపించింది. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్, శర్మాన్ జోషి పెద్దగా ప్రాధాన్యం పాత్రలే అనిపిస్తాయి.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ స్టార్‌డమ్‌కు తగినట్టుగా పాటలు ఉన్నాయి. ఈ సినిమాలో యాక్షన్ డ్రామాతోపాటు డైలాగ్స్ డ్రామా కూడా ఎక్కువగానే ఉంది. కొన్ని చోట్ల డైలాగ్స్ గుండెను తాకుతాయి. తిరు సినిమాటోగ్రఫి, సంతోష్ నారాయణ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. సినిమా కథకు తగినట్టుగా సాజిద్ నాడియావాలా గ్రాండియర్‌గా నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. కానీ కంటెంట్ వాల్యూస్ లేకపోవడం ఈ సినిమాకు మైనస్. ఇంకాస్త కంటెంట్ మీద ఫోకస్ పెట్టి ఉంటే.. బెటర్ రిజల్ట్ వచ్చి ఉండేదనిపిస్తుంది.

ఆర్గాన్ డొనేషన్, లవ్, ఎమోషన్స్ అంశాలను జోడించి సల్మాన్ ఖాన్ స్టార్ వాల్యూకు తగినట్టుగా రూపొందించిన సినిమా సికందర్. పక్కా మాస్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకుడి ఈ సినిమా నుంచి క్రేజీగా తీసుకెళ్లే అనుభూతులు ఏమీ లేవనే చెప్పాలి. హిందూ రిలేటేడ్ సీన్లలో సల్మాన్ ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే మాస్ అంశాలు మెప్పిస్తాయి. సల్మాన్ ఫ్యాన్స్‌కు మాత్రం ఏ విధమైనా నిరాశ ఉండదు. కాకపోతే సికందర్.. బాలీవుడ్ సినిమాకు తక్కువ.. సౌత్ సినిమాకు ఎక్కువగా ఉంది అనిపిస్తుంది.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com